ప్రజాశక్తి

ఆదివారం 8 జనవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న ఐలు రాష్ట్ర నాయకులు ఐ.వెంకట్రావ్

ప్రజల హక్కులను హరించే జిఒను తిప్పికొట్టాలి

అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్‌లో వక్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగం ద్వారా ప్రజలు పొందిన హక్కులను కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హరిస్తున్నారని అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) ఆధ్వర్యంలో జిఒ నెంబర్ ఒకటి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మచిలీపట్నంలోని యుటిఎఫ్ హాల్లో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో (మిగతా 6లో)

నేడు 'గ్రంథాలయాలు, విద్య, ప్రజాసంస్కృతి'పై సదస్సు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ప్రజా వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలోని 'గ్రంథాలయాలు, విద్య, ప్రజా సంస్కృతి' అంశంపై సదస్సు జరుగుతుందని వేదిక బాధ్యులు రావి శారద, డి రమేష్ పట్నాయక్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే మొదటి సెషన్లో 'విద్య, గ్రంథాలయోద్యమం' అన్న అంశంపై ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, 'ప్రజా సంస్కృతి, పునర్వికాసం' అంశంపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, 'మూఢ విశ్వాసాలు-విజ్ఞాన శాస్త్రం'పై ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య ప్రసంగిస్తారని తెలిపారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.15 గంటలకు జరిగే రెండో సెషన్లో 'భారతదేశంలో బహుళత్వం-జాతీయ సమైక్యత'పై మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ, 'లౌకికవాదం-నేటి సవాళ్లు' అంశంపై ప్రొఫెసర్ ఎన్ అంజయ్య, 'ప్రజాస్వామ్యం - రాజకీయాలు - రాజ్యాంగం' అంశంపై పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సులో గ్రంథాలయాల నిర్వాహకులు, రచయితలు, కవులు, విద్యా, సాంస్కృతిక రంగాల ప్రముఖులు, ప్రచురణకర్తలు, ప్రజాస్వామ్య ప్రియులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని శారద, రమేష్ పట్నాయక్ కోరారు.

మైనింగ్ మాయ!

- విచ్చలవిడిగా ఇసుక, బుసక రవాణా
- నిబంధనలకు తూట్లు
- వినియోగదారులపై భారం



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గనులు, భూ గర్భవనరుల శాఖ జారీచేసే ప్రకటనలు చూసి ఇసుక కొనుగోలు చేద్దామని వెళ్లారంటే పప్పులో కాలేసినట్టే. ఆ ప్రకటనలకు, వాస్తవానికి పొంతన ఉండంలేదు. ఇసుక రవాణాలో కాంట్రాక్టు సంస్థ ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. నిర్ణయించిన ధరకన్నా వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేస్తోంది. కొందరు అక్రమార్కులు రాత్రుళ్లు విచ్చలవిడిగా బుసక రవాణా చేస్తున్నారు. కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలోని ఘంటసాల మండలం శ్రీకాకుళం, పాపవినాశనం క్వారీల నుంచి భారీఎత్తున ఇసుక, బుసక అక్రమ రవాణా జరుగుతున్నా అధికార యంత్రాంగం కన్నెత్తి చూడటం లేదు. ఈనేపథ్యంలో మైనింగ్, రెవెన్యూ, పోలీసుశాఖల్లోని అక్రమార్కుల అండతోనే ఇసుక, బుసక మాఫీయా చెలరేగిపోతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి.

రోజుకు రూ. 5.20 లక్షల అదనపు దోపిడీ

వినియోగదారులు ఆన్‌లైన్లో, ఆఫ్‌లైన్లో ఇసుక బుక్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నా....ఆచరణలో వినియోగదారులకు సాధ్యం కావడం లేదు. శ్రీకాకుళంలో ఇసుక క్వారీ నుంచి రోజుకు 150 లారీల ఇసుక రవాణా అవుతోంది. 20 టన్నులు రవాణా చేయాల్సిన లారీలో 40 టన్నులు రవాణా చేస్తున్నారు. ఇసుక కాటా వేయడానికి ఈ క్వారీ వద్ద వే బ్రిడ్జిలు లేవు. మచిలీపట్నం నియోజకవర్గానికి కాంట్రాక్టు సంస్థ టన్నుకు రూ.720 చొప్పున వినియోగదారుల నుంచి వసూలు చేయాలి. కానీ 40 టన్నుల లారీకి రూ.850 వసూలు చేస్తున్నారు. టన్నుకు రూ.130 చొప్పున 40 టన్నుల ఇసుకపై వినియోగదారులకు రూ.5,200 అదనపు భారం పడుతోంది. ఈ విధంగా రోజుకు మచిలీపట్నం నగరంలోనే 27 లారీల ద్వారా ఇసుక రవాణా అవుతోంది. దీనికి గానూ మచిలీపట్నంలో నిర్మాణ అవసరాలకు ఇసుక వినియోగిస్తున్న వారి నుంచి రోజువారీ రూ.1.40 లక్షలు అదనంగా కాంట్రాక్టు సంస్థ లూటీ చేస్తోంది. ఈక్వారీ నుంచి రోజుకు 100 లారీలకు పైగా ఇసుక రవాణా అవుతోంది. రోజుకు రూ.5.20 లక్షల మేర లూటీ జరుగుతోంది.

అక్రమంగా బుసక తవ్వకాలు

పాపవినాశనంలోని సొసైటీ భూములకు సమీపంలో చిన్న కరకట్టను తవ్వేశారు. చిన్న కరకట్ట మాయం చేయడంతో నదికి చిన్నపాటి వరద వచ్చినా రెండు కరకట్టలకు మధ్య ఉన్న వ్యవసాయ భూములు నీట మునుగుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ కట్ట మట్టితోపాటు రెండు రోజుల్లో 80 లారీలు బుసక తరలించుకుపోయారు. గూడూరు, పెడన మండలాల్లోనూ బుసక, మట్టి అక్రమరవాణా విచ్చలవిడిగా సాగుతోంది.

కళ్లల్లో దుమ్ము ... రోడ్లు ధ్వంసం

నిర్దేశించిన ప్రమాణాల మేరకే వాహనాల్లో ఇసుక రవాణా చేయాలి. ఇసుక, బుసకలు దీనికి విరుద్ధంగా రవాణా చేస్తున్నారు. లారీ క్యాబిన్‌కుపైగా గుట్టగా పేరుస్తున్నారు. 20 టన్నులు రవాణా చేయాల్సిన లారీల్లో 40 టన్నులు రవాణా చేస్తున్నారు. కరకట్టరోడ్డు, శ్రీకాకుళం-కొడాలి రోడ్డు, శ్రీకాకుళం వద్ద నూతనంగా నిర్మించిన వంతెన వద్ద అప్రోచ్ రోడ్‌లు ధ్వంసమయ్యాయి. లారీ క్యాబిన్‌కన్నా రెండు మూడు అడుగులు ఎత్తున ఇసుక పేర్చుకుని వాహనాల్లో రవాణా చేస్తున్నారు. వాహనం వెళ్లే సమయంలో గాలికి ఇసుక ఎగిరి రోడ్డుపై పడుతోంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

మైనింగ్ మాయ

మైనింగ్, రెవెన్యూ, పోలీసుశాఖల్లోని అక్రమార్కుల అండతోనే విచ్చలవిడిగిగా ఇసుక, బుసక రవాణా జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్నేళ్లుగా చల్లపల్లిలో సిసి కెమేరాలతోనే ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్నారు. శ్రీకాకుళం, పాపవినాశం నుంచి చల్లపల్లి మీదుగా ఇసుక, బుసుక లారీల ద్వారా అక్రమంగా రవాణా అవుతోంది. సాధారణ లారీల్లో అదనపు లోడు గమనిస్తే పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. ఇసుక, బుసక వాహనాల్లో ఉండాల్సిన బరువుకన్నా రెట్టింపు తరలిస్తున్నా స్పందించిన దాఖలాలు లేవు. సిసి కెమేరాల ఆధారంగా రోజువారీ ఎన్ని లారీలు రవాణా జరిగింది? వాటిలో ఎన్నిటింకి పర్మిట్ ఉంది అన్నది పరిశీలించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఆయా శాఖలపై వస్తున్న ఆరోపణలకు ఇవన్నీ ఊతం ఇస్తున్నాయి.

నేడు గ్రూప్ -1 పరీక్ష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ), మచిలీపట్నం అర్బన్ : ఎపిపిఎస్‌సి గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ నగరంలో 13 పరీక్షా కేంద్రాల్లో 6,431 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లును శనివారం డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్సు సెంటర్లు, ప్రింటింగ్, సెల్‌ఫోన్ షాపులు, ఎలక్ట్రానిక్ షాపులను కూడా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు తమ వెంట సెల్‌ఫోన్,గాని విలువైన వస్తువులు గాని తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. డిసిపితోపాటు జిల్లా విద్యాశాఖాదికారి రేణుక, సెంట్రల్ ఎసిపి ఖాదర్ బాషా ఉన్నారు. పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఉండాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కృష్ణాజిల్లా ఎస్‌సి పి. జాషువా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మచిలీపట్నంలోని పద్మావతి హిందూ మహిళ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన 19 పరీక్షా కేంద్రాల్లో 7627 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పకడ్బందీగా పరీక్ష నిర్వహణకు ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.



మచిలీపట్నంలో పరిశీలిస్తున్న ఎస్‌పి జాషువా



జనజాగరణలో ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎస్.నాగమణి తదితరులు

గ్రీన్‌టెక్‌ను తొలగించాలని

ప్రజాసంఘాల జనజాగరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న గ్రీన్ టెక్ ఫ్యాక్టరీని తక్షణమే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని షేర్‌మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని గల గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ తొలగించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు శుక్రవారం రాత్రి గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ వద్ద జన జాగరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీల్లోని వ్యర్థాలను ఇక్కడికి తీసుకువచ్చి వాటిని శుద్ధి చేసి సిమెంట్ ఫ్యాక్టరీకి సరఫరా చేస్తుంటారని, ఆ క్రమంలో గాల్లోకి కాలుష్యం వెలువడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో షేర్‌మహ్మద్ పేట, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఫ్యాక్టరీ సమీపంలోని గల జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఇటీవల కాలంలో పాఠశాలలోని ఐదుగురు విద్యార్థులు ఈ ఫ్యాక్టరీ నుండి వచ్చిన కాలుష్యంతో అస్వస్థతకు గురయ్యారని అన్నారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యానికి వత్తాసు పలికేలా స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని ఉదయభానుకు గ్రామస్తులు గ్రీన్ టెక్ ఫ్యాక్టరీని తొలగించాలని విన్నవించారని గుర్తుచేశారు. ఫ్యాక్టరీని తొలగిస్తామని హామీ ఇచ్చినా అది నెరవేయడం లేదన్నారు. ఐద్వా నాయకులు సోమోజు నాగమణి మాట్లాడుతూ ఫ్యాక్టరీ తొలగిస్తామని గత కొన్నాళ్లుగా చెబుతున్న యాజమాన్యం ఆ స్థాయిలో చర్యలు చేపట్టలేదన్నారు. చిల్లకల్లు ఎస్సై సిహెచ్ చిన్నబాబు తన సిబ్బందితో ఫ్యాక్టరీ వద్దకు వచ్చి ఆందోళన చేయటానికి వీలులేదని, వెంటనే వెళ్లిపోవాలని ఆదేశించారు. ఐనా ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు జన జాగరణ కొనసాగించారు. దీంతో ఎస్సై చినబాబు జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళికి ఫోన్లో విషయాన్ని తెలియజేశారు. సిఐ నాగమురళి ప్రజాసంఘాల నాయకులతో ఫోన్లో మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తేదీన ఫ్యాక్టరీ యాజమాన్యంతో ప్రజా సంఘాల నాయకులు చర్చలు జరిపించి తద్వారా ఫ్యాక్టరీని తొలగించేందుకు కషి చేస్తామని హామీ ఇవ్వడంతో జన జాగరణ విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోట కష్ణ, షేక్ గౌస్ మియా, జె మహేష్, ఇస్మాయిల్, మదర్ షా, రవీంద్ర, కే బాలు, నాగరాజు, షేక్ జానీ, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలని ఆందోళన

ప్రజాశక్తి-మైలవరం : మైలవరంలోని పేదల భూములకు సంబంధించి సర్వే నెంబర్లు మారిన ఆ భూములు పేదలవేనని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితుల భూములకు రక్షణ కల్పించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శ్రీనివాస్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంటి జాగా కోసం జానడు స్థలం ఆక్రమిస్తేనే వాలిపోయే అధికారులు పేదల భూములు ఆక్రమణలకు, కబ్జాలకు గురవుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని,ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చిన్నాచితక పేదలకు ఉన్న భూములను ఆక్రమణలకు గురి కావడం దొంగ పత్రాలు సష్టించి సర్వేనెంబర్లు మార్చి పేదల భూములను కాజేస్తున్నారని విమర్శించారు. రికార్డుల్లో సర్వేనెంబర్ లేవని అధికారులు అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు. అసైన్డ్ భూములను అమ్మినా కొన్న శిక్షార్హులని చట్టాలు చెబుతుంటే, మైలవరంలో పేదల భూములు ఎలా మారుతాయో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. మండల కార్యదర్శి రావురి.రమేష్ బాబు, సిఐటియు.మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్, భూ పోరాట కమిటీ సభ్యులు తమ్ముంద్రు. యేసు, యోహాను, లాజరు, జానీ, ఓలేటి.వెంకయ్య, నూతక్కి. శేఖర్, అబ్రహం, తదితరులు, పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న కోట కళ్యాణ్ తదితరులు


పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో జనవరి నెల నుండి కొత్తగా 22 మంది లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు మంజూరు అయ్యాయి. వితంతు పెన్షన్లు 10, వద్ధాప్యం పెన్షన్లు 8, వికలాంగుల పెన్షన్లు 4 మంజూరయ్యాయని గుండె గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్దిదారులకు గ్రామ మాజీ సర్పంచ్ గుదే రంగారావు, వైసిపి నాయకులు తంగెళ్ళమూడి రామారావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. దీంతో గ్రామంలో మొత్తం 766 మంది లబ్ధిదారులు వివిధ రకాల సామాజిక పెన్షన్లు అందుకుంటున్నారని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ యాసిన్ పాల్గొన్నారు.

నరమనేని రామయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-వత్సవాయి : సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కషి చేసిన వారిలో మాజీ సొసైటీ అధ్యక్షులు నరమనేని రామయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన వత్సవాయిలో సిపిఎం పార్టీ కార్యాలయంలో క్రీస్తు శేషులు మాజీ సొసైటీ అధ్యక్షులు నర్మనేని రామయ్య ఆరో వర్ధంతి వేడుకలు పెంచారు. సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు గింజుపల్లి లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు. సిపిఎం పార్టీ సీనియర్ స భ్యులు గింజుపల్లి లక్ష్మయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చనమోలు సైదులు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు బి రాము, గింజుపల్లి లక్ష్మయ్య పెంటికోటేశ్వరావు పెంటి వెంకయ్య, గంగుల వెంకటేశ్వర్లు, యేసుపోగు వెంకటరత్నం, కూరపాటి వెంకటి, బోతపల్లి బిక్షం, సాదినేని వెంకటేశ్వర్లు, కొంగర వెంకటేశ్వర్లు కౌలు రైతు సంఘం నాయకులు జానకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

39వ డివిజన్లో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి - భవానీపురం : వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వున్నాయని, ఈ ఖర్మ ఎప్పుడు వదులుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారని 39వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె. శివశర్మ అన్నారు. చంద్రబాబు హయంలో రేషన్ కార్డుదారులకు సంక్రాంతి పండుగ వచ్చిందంటే సంక్రాంతి కానుకలు అందేవని, కానీ వైసిపి పాలనలో ఏ కొత్తపన్ను పడుతుందని ప్రజలు భయపడుతున్నారని విమర్శించారు. శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 39వ డివిజన్ పార్టీ అధ్యక్షులు శివ శర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖండవల్లి సాంబశివరావు నాయకత్వంలో క్లస్టర్ ఇంఛార్జి బడుగు గణేష్, యూనిట్ ఇంఛార్జి నక్కా కష్ణ ఆధ్వర్యంలో డివిజన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, డివిజన్ పార్టీ నక్కా కష్ణ ,కొప్పురావురి తేజ, సుంకర ప్రసాద్, తూములురి రమా లక్ష్మి నారాయణ లంకా వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్ యజమానికి జరిమానా

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ నగర పంచాయతీ పరిధిలోని గాంధీ సెంటర్ లో డ్రెయినేజీ లో చెత్త వేసిన టీ స్టాల్ యజమానికి శనివారం మున్సిపల్ అధికారులు చెత్త జరిమానా విధిస్తూ చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ డ్రెయినేజీ లో చెత్త వేసినందుకు వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రెయినేజీ లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తప్పవని శానిటేషన్ సెక్రటరి హెచ్చరించారు. నిల్వ ఉంచిన చెత్త నిర్ణీత ప్రదేశాలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఊరచెరువు అభివృద్ధికి కృషి : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణం అభివద్ధియే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. శనివారం ఆర్కిటెక్చర్ రమేష్‌కు కలిసి పట్టణంలోని ఊర చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలోని ఊర చెరువు అబివృవద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తామన్నారు. చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, లైట్లు, బోటింగ్ సదుపాయం వంటి సకల సౌకర్యాలతో ఊర చెరువును అభివద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకెళ్తామని తెలిపారు. ఇప్పటికే పట్టణ అభివద్ధిలో



భాగంగా 14 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ తన్నీరు నాగేంద్రం పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : కమిషనర్

ప్రజాశక్తి-నందిగామ : జగన్న హౌసింగ్ లేఓవుట్లలో 40 శాతం ఇళ్ళు నిర్మించుకుంటే మౌళిక సదుపాయాలు మరింత కల్పిస్తామని నందిగామ మున్సిపల్ కమిషనర్ డా.ఎస్.జయరామ్ పేర్కొన్నారు. శనివారం నందిగామ నగర పంచాయతీ కార్యాలయంలో హనుమంతుపాలెం, అనాసాగరం జగన్న లే ఓవుట్ల లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జయరామ్ మాట్లాడుతూ జగన్న కాలనీ లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ళు నిర్మించుకోవాలని కోరారు. ఇళ్ళ స్థలాలు పోందిన లబ్ధిదారులు లబ్ధిదారుల సమస్యలు తమ దష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు లే అవుట్ ల లబ్ధిదారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజక వర్గంలో అందరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ మందా వజ్రయ్య పేర్కొన్నారు. శనివారం నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నందిగామలో కాంగ్రెస్ పార్టీని ప్రతి గడప కు తీసుకెళ్ళతామని తెలిపారు. అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి కషి చేస్తామని తెలిపారు. ఎస్‌సి సెల్ నాయకులు వేల్పుల శివ, శ్రీహరి, వేమూరి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 2023 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని శనివారం చిట్టినగర్‌లో గల సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు నూతన సంవత్సర వేడుకలు, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్ .డా . రాజుడేవిడ్ దొంతులూరి అధ్యక్షత వహించగా అతిధులుగా కార్పొరేటర్లు అత్తులూరి ఆదిలక్ష్మి, బోయి సత్యబాబు, విజయవాడ వెస్ట్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం. సుధాకర్, సౌత్ సెంట్రల్ రైల్వేస్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ యం. మధుబాబు, కెవిపియస్ నగర వెస్ట్ కార్యదర్శి కర్రే మోజేస్, ప్రముఖ వ్యాపారవేత్త జూజరామ్ చౌదరి, 48వ డివిజన్ వైసీపీ బాధ్యులు జగ్గు పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ప్రాంగణ ఎంపికల్లో 12 మంది ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

నున్నలో గల వికాస్ కాలేజీ లో శనివారం కొడ్నెస్ట్ (బెంగుళూరు)సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 12మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశం పొందినట్లు వికాస్ కాలేజీ వైస్ చైర్మన్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ముందుగా సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. దానిలో 259 మంది పాల్గొన్నారు. ముఖాముఖి ఇంటర్వ్యూలో 12 మంది ఎంపికఅయ్యారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్. రమణ, ప్లేస్ మెంట్ అధికారి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బరులు సిద్ధం చేస్తే కఠిన చర్యలు :సిఐ

ప్రజాశక్తి-మైలవరం

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలకి ఎవరైనా బరులు సిద్ధం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం సి.ఐ.ఎల్.రమేష్ హెచ్చరించారు. శనివారం వెల్వా డం నుండి తోలుకోడు గ్రామం వెళ్లే రోడ్డు పక్కన మామిడి తోటలో కోడిపందాలు వేయడానికి సిద్ధం చేసిన బరులను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కోడిపందాలు వేయడానికి తోట గాని, స్థలంగానీ,ఇస్తే ఆ స్థల యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి కత్తులు తయారుచేసిన అమ్మిన చర్యలు తప్పమన్నారు. మైలవరం సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంబాబు.సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : నిరుపేదలపై వైద్య ఖర్చుల భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా ఇస్తుందని నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని 20 వ వార్డుకు చెందిన దాసరి గోపాలకష్ణకు లక్షా నలబై వేల రూపాయలు, కంచికచర్ల మండలం మొగులూరు గ్రామానికి చెందిన యర్రగుంట కోటేశ్వరరావు కు రూ.28వేల రూపాయలు, దొడ్డదేవరపాడు గ్రామానికి చెందిన పొందుగుల తేజస్విని కి 20 వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎఎంసి చైర్మన్ మస్తాన్, జడ్పిటిసి గాదెల బాబు, వీరులపాడు జడ్పిటిసి కీర్తి సౌజన్య పాల్గొన్నారు .

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్ లో స్పె షల్ ఎన్ ఫోర్స్‌ఏ మెంట్ తిరువూరు సీఐ గురవయ్య డ్రగ్స్ వినియోగించడం వల్ల భవిష్యత్తులో కలిగే దుష్ఫలి తాలను, అనర్థాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కు బానిసలైన విద్యార్థులకు విధించేటువంటి శిక్షలు, సెక్షన్లు గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ఈసందర్భంగా భవిష్యత్తులో ఎటువంటి సమయంలోనైనా డ్రగ్స్ ను తీసుకోబోమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశా ల కరస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు, ప్రిన్సిపల్ ఆర్ వెంకటనారాయణ, అక డమిక్ ఇన్ చార్జ్ పి. నరేంద్ర , ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల : పది రోజులకు కూడా మంచినీరు సరఫరా కావటం లేదని, డ్రైనేజీ సౌకర్యం లేక మురుగు నీరు పారుదల కాక ఇబ్బందులు పడుతున్నా, మా గోడు పట్టించుకునే నాధుడే లేడని పలువురు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఎదుట మొర పెట్టుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక 7, 8 వ వార్డులో పరిధిలో దేవిరెడ్డి వారి వీధి, జుజ్జూరు రోడ్డు, భావనా వెనుక వీధి, దీక్ష కళాశాల ఏరియాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్డు దుస్థితి గురించి గోడు వెళ్ళబుచ్చుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ తాగునీటి సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

11న వాహనాల వేలం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్న రూరల్, అజిత్ సింగ్ నగర్ స్టేషన్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన 23 వాహనాలు ఈ నెల 11న నున్న పోలీస్ స్టేషన్ ప్రాంగణములో వేలం ప్రక్రియ నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్నవారు 11తేదీన నిర్వహించే వేలం ప్రక్రియ లో పాల్గొనాలని నున్న రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు కోరారు. పూర్తి వివరాలకు సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
3
ఆదివారం 8 జనవరి 2023

మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

కోడిపందాలు, జూదాలు వంటి దురాలవాట్లకు వ్యతిరేకంగా యువత మానసిక వికాసాన్ని పెంచే మంచి ఆటలాడటం వల్ల మెరుగైన సమాజం ఏర్పడుతుందని పమిడిముక్కల సీఐ కిషోర్ బాబు అన్నారు. శనివారం మండలంలోని బద్రిరాజుపాలెం గ్రామంలో యువత



పోటీలను ప్రారంభిస్తున్న సిఐ కిశోర్‌బాబు

ఏర్పాటు చేసిన మండలస్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామంలోని యువత ముందుకు వచ్చి రెండు రోజులు పాటు షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారన్నారు. రోడ్డు డెవలెప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పా రెడ్డి, కిషోర్ బాబులు రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యురాలు ఆళ్ల చంద్రిక, ఉప సర్పంచ్ తిరుమల రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ,నిర్వాహకులు చైతన్య, గోపి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంప్రదాయ ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఎస్‌విఎల్ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సంప్రదాయ ఆటల పోటీలు మూడో రోజు కూడా ఉత్సాహభరితంగా సాగాయి. బాలికలకు టగ్ అప్



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

వార్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. బాలురకు బొంగరాలాట, గోళీలు, గాలిపటాలు ఎగరవేస్తూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆటల పోటీలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పోటీలను పరిరక్షించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

పేదలకు సేవ చేయటం ఒక అదృష్టం లాంటిదని ఉయ్యూరు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్. వాణి అన్నారు. తోట్లవల్లూరు లయన్స్ క్లబ్‌లో శనివారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో 40 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీతో పాటు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం.రజిని,యు.పద్మ, డి.మాధురీ రాణి,ఆర్.సుజాత,కే.విపుల పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేస్తున్న క్లబ్ ప్రతినిధులు

రీసర్వేను వేగవంతం చేయాలి : జెసి

ప్రజాశక్తిం-కలెక్టరేట్ (కృష్ణా)

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. శనివారం స్పందన సమావేశపు మందిరంలో రీసర్వే అంశంపై జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి ఇటీవల డిప్యూటీ తహశీల్దార్లుగా ప్రమోషన్లు కల్పించి 25 మండలాలకు కేటాయించిన నేపథ్యంలో వారి విధులను రీసర్వేకు ఉపయోగించుకొనే క్రమంలో 25 మండల సర్వేయర్లతో పాటు రీసర్వే ప్రక్రియపై వర్క్‌షాపు నిర్వహించారు. జిల్లాలో 508 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని 502 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేటగిరి-1 కింద 17 గ్రామాలు, కేటాగిరి-2 కింద 83 గ్రామాల్లో ఫైనల్ ఆర్వోఆర్ ఇవ్వడంతో మొత్తం 100 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. కేటగిరి - 3 కింద మిగిలిన గ్రామాల్లో చేపట్టిన రీసర్వే ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా రీసర్వేలో పాటించవలసిన వివిధ పద్దతుల పై జాయింట్ కలెక్టర్ సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పకడ్భందీగా నిర్వహిస్తుందన్నారు. రికార్డుల శుద్దీకరణ, గ్రౌండ్ వ్యాలిడేషన్, గ్రౌండ్ ట్రూతింగ్, డ్రోన్ ఫ్లైయింగ్, ఎల్పీఎం, ఓఆర్ఎస్ఐ, 13వ నోటిఫికేషన్ వంటి పరిభాషలపై ముందుగా అవగాహన ఏర్పరచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్లకు సూచించారు. రీసర్వే చేసే క్రమంలో ప్రతి రైతుకు ఫారమ్ 54 అంగీకార పత్రాన్ని ఇవ్వాలని, ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే 9(2), అభ్యంతరాలు లేవనెత్తే వారికి 10(2) ద్వారా రీసర్వే డీటీ లేదా మొబైల్ మెజిస్ట్రేట్కి అప్పీలు చేసే



మాట్లాడుతున్న జెసి అపరాజిత సింగ్

అవకాశం ఉంటుందన్నారు. భూయజమానులకు సరిహద్దులు చూపించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. రీసర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం ముద్రణకు ముందే పొరపాట్లు జరగకుండా ఉండేందుకు డేటాను పునఃపరిశీలించుకోవాలని జాయింట్ కలెక్టర్ వారికి సూచించారు. ఈ సమావేశంలో సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాద్ తదితరులు పాల్గొన్నారు.

గతం కంటే ఎక్కువ ధరే ఇస్తున్నాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ

గతంలో కంటే ఎక్కువ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షత వహించిన



సమావేశంలో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం సేకరణ కార్యక్రమం చాలా పారదర్శకంగా జరుగుతోందన్నారు. గతంలో కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పటికీ కొంతమంది మిల్లర్లు, రాజకీయ పార్టీల నాయకులు దీనిపై కావాలని అసత్య ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ఆర్ బి కే వద్దా కొనుగోలు బిల్లు జరిగితే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని రైతులు మిల్లర్లతో సంప్రదింపులు చేయాల్సిన అవసరం లేదన్నారు. సివిల్ సప్లై డిఎం ఏ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల మంది రైతుల నుండి ధాన్యాన్ని సేకరించగా 16,000 మంది రైతుల కు డబ్బులు డబ్బులు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పార్వతి పని కుమార్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ఆరు మండలాల తాసిల్దార్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు పీఏసీఎస్ చైర్మన్లు సీఈవోలు పాల్గొన్నారు.

ఎస్‌సి నిధులు దారి మళ్లించడంపై టిడిపి నిరసన

అవనిగడ్డ : ఎస్సీ సామాజిక వర్గాల కోసం కేటాయించబడిన ఎస్సీ నిధులు రూ.7వేల కోట్లు దారి మళ్ళించడం పట్ల టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో 8వ వార్డు వద్ద అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఎదుట నిరసన వ్యక్తంచేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఎస్సీల స్వయం ఉపాధి, అభివృద్ధికి వెచ్చించాల్సిన నిధులను ప్రభుత్వం ఇతర ప్రయోజనాల కోసం వ ు ళ్లి ం చ ׳ ట ం దారుణమన్నారు. హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన నేపథ్యంలో తక్షణమే రూ.7000 కోట్లు సంక్షేమ, అభివృద్ధికి వెచ్చించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : టిడిపి

అవనిగడ్డ నియోజకవర్గంలో తడిసి, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. నాగాయలంక,అవనిగడ్డ, కోడూరు మండలాల రైతు నాయకులు పాల్గొని ధాన్యం అమ్ముకునేందుకు రైతులు పడుతున్న ఇ బ్బ ం ద ׳ ు ల న ు వివరించారు. అవనిగడ్డలో ప్రభుత్వ కార్యాలయాలు ఏవి అందుబాటులో లేవన్నట్టుగా ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా అధికారులు సమీక్ష నిర్వహించడం ఎంతవరకు సబబు అని రైతు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, రాఘవ, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మండలి ఉదయ భాస్కర్, యలవర్తి చిన్న, వర్మ, శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, ఘంటసాల రాజమోహనరావు, మెగావత్ గోపి, ఉప్పాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

చుండూరు నిరూప్‌కు ఘన సన్మానం

కోడూరు : చుండూరు నిరూప్ 2023 ఎల్ఐసిలో ఎండిఆర్‌టి సాధించిన అమెరికాలో జరిగే ఎల్ఐసి సమావేశాలకు అర్హత సాధించిన సందర్భంగా వి.కొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ యలవర్తి నాంచారయ్య అధ్యక్షత వహించగా అవనిగడ్డ బ్రాంచ్ మేనేజర్ జీ.ఉమామహేశ్వరరావు, ఏబిఎం సాయి రామ్ కిరణ్ , డవలప్ మెంట్ ఆఫీసర్ శివ రంగారావు, తుంగల వెంకటగిరి ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ తరపున పాల్గొని సత్కరించారు. ఇన్సూరెన్స్ యొక్క ప్రయోజనాలు తద్వారా మనకు కలిగే లాభాలు, అలాగే భీమా గ్రామంగా అభివద్ధి చెందితే గ్రామాభివద్ధి కూడా ఎల్ఐసి తోడ్పడుతుందని, ప్రతి ఒక్కరు కూడా భీమ తీసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ తెలియజేశారు. అనంతరం చుండూరు నిరూప్ ని ఘనంగా సన్మానిస్తూ బహుమతులు అందజేశారు. తనకు సహకారాలు అందించిన పాలసీ దారులకు ,గ్రామ ప్రజలకు , మిత్రులకు ఈ సందర్భంగా నిరుప్ కతజ్ఞతలు తెలిపారు.



ప్రతినెలా 1నే పింఛను చెల్లించాలి

గన్నవరం : పెన్షన్‌దారులకు ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ చెల్లించాలని గన్నవరం తాలూకా పెన్షన్ల సంఘం అధ్యక్షులు ఆవుటపల్లి మోహనరావు ప్రభుత్వ డిమెండ్‌చేశారు.. శనివారం బుద్ధవరం రోడ్డు లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద వయసు గలవారు వీరికి బి.పి, షు గర్ వ్యాధులు ఉండటం వల్ల ప్రతి నెల వ్యాధికి మందులు వాడాలని, పెన్షన్ సకాలంలో పడకపోవటం వల్ల మందులు కొనుక్కోవటానికి ఇబ్బందుకు గురౌతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద వయసు వారిని దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల 1 వ తేదీన పింఛన్ చెల్లించాలని కోరారు. గన్నవరం తాలూకా రిటైర్డ్ ఉద్యోగులు 28-2-2023 తేదీ లోపు సబ్ ట్రెజరీ యందు పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్, పి పి నెంబర్ ఆధార్ కార్డు ,లింక్ చేసిన ఫోన్ నెంబర్లు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వల్లి సాహెబ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదాత కస్తూరి విజయ్ కుమార్

చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు నూకలవారిపాలెం గ్రామానికి చెందిన జి.వెంకట్రావు రక్త హీనతతో బాధ పడుతుండగా చల్లపల్లికి చెందిన ప్రముఖ రక్తదాత కస్తూరి విజయ్ కుమార్ రక్తదానం చేశారు. ఇప్పటి వరకూ 63సార్లు రక్తదానం చేసిన రక్తదాత విజయ్ కుమార్ దృష్టికి ఈ సమస్య వచ్చిన వెంటనే స్పందించి మచిలీపట్నం వెళ్లి 64వ సారి రక్తదానం చేశారు. దాతకు కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

ఆర్థిక సాయం

చల్లపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార వ్యవస్థ పని చేస్తోందని కొడాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీరం వెంకట సత్యనారాయణ (నానీ), చల్లపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ పాగోలు నాగ సీతా రామారావు లు అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్‌కు చెందిన సొసైటీలో సభ్యత్వం ఉన్న మార్గాని వీరేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రైతు కుటుంబానికి చల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. కేడీసీసీ బ్యాంక్ సహాయం రూ.6వేలు, పీఏసీఎస్ సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.10వేలు, సొసైటీ నిధుల నుంచి రూ.4వేలు అందచేశారు. చల్లపల్లి పీఏసీఎస్ సభ్య రైతు, లక్ష్మీపురం పంచాయతీ శివారు చింతలమడకు చెందిన సూదాని సురేష్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. చల్లపల్లి పీఏసీఎస్ సహాయాన్ని కొడాలి ఏఎంసీ డైరెక్టర్, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్ శీరం వెంకట సత్యనారాయణ (నానీ) చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యులు నూకల వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈఓ తోట కష్ణారావు, పర్సన్లు వేముల ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం : దేవినేని ఉమా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. మూలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. శనివారం గ్రామంలో పర్యటించిన ఉమా ఇటీవల మరణించిన పార్టీ నాయకులు అబ్బూరి ఆంజనేయులు కన్నా శివ నాగేశ్వరరావు బాలసాని కాశీల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్‌రెడ్డికి చివరి బటన్ నొక్కడానికి 5కోట్లమంది ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో పర్యటిస్తుంటే చీకటి జీవోలు తెచ్చి అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలోను రైతులను ఆదుకోవడం లోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు జువ్వా రామకృష్ణ జంపాల శీతారామయ్య టిడిపి నాయకులు రామినేని రాజశేఖర్ గంజి నరసింహారావు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఫెర్రీలో అనుమానస్పదంగా మృతి చెందిన నడకుదిటి శ్రీనివాసరావు కుటుంబసభ్యులను ఇబ్రహీంపట్న సిపిఎం నాయకులు పరామర్శించారు. అనుమానస్పదంగా మరణించిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి యం మహేష్ ఆలేటి విఠలరావు పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ స్థానిక రైతు పేటలో గల శ్రీచైతన్య పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు వేసిన ముగ్గులు, విద్యార్థిని విద్యార్థుల రైతు వేషధారణలు ,పల్లెటూరి ఆడపడుచుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణం కనుల విందుగా మారింది. విద్యార్థులకు జరిగిన పోటీలలో భాగంగా వాలు జడ పోటీ అందరినీ ఆకర్షించింది. వీటితోపాటు జోడి కాంటెస్ట్ మరియు రంగవల్లిక పోటీలు జరిగాయి. భోగి మంటలతో భోగి పండ్లతో విద్యార్థులను దీవించుట అందరినీ ఆకర్షించింది. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుత్తా ప్రదీప్, ఏజీఎం. మురళీకష్ణ , ఆర్ఐ. వినోద్ , హైస్కూల్ డీన్ రవికుమార్, పాల్గొన్నారు.

నేడూ స్వావలంభన్ మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కోవే (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌పెన్యూర్స్ ఆఫ్ ఇండియా) - సిడ్బీ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని వేదిక కళ్యాణమండపంలో జరుగుతున్న ' సిడ్బీ స్వావలంభన్ మేళా ' ఆదివారం కూడా కొనసాగుతుందని కోవే ఎపి ఛాప్టర్ అధ్యక్షురాలు రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన మహిళా ఉత్పత్తుల ప్రదర్శణ స్వావలంభన్ మేళాకు మంచి స్పందన లభిస్తుం దన్నారు. దీనితో మహిళల విజ్ఞప్తి మేరకు ఆదివారం కూడా ఈప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని మహిళలు, నగర వాసులు ప్రదర్శనను సందర్శించవచ్చని తెలిపారు.

బిఎండబ్ల్యు ఎం 340 కారు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాహనదారుల కోసం సరికొత్తగా బీఎండబ్ల్యు ఎం 340 హైఫెర్ఫార్మెన్స్ కారును వినియోగదారుల కోసం అన్ని డీలర్ల వద్ద ఉంచనున్నట్లు సంస్థ అధ్యక్షులు విక్రమ్ పవాహ్ ఒక ప్రకటనలో తెలిపారు. లగ్జరీ కార్లలో ఎప్పటికపుడు నూతన కార్లను అందిస్తున్న బీఎండబ్ల్యూ సరికొత్తగా ఆవిష్కరించినట్లు తెలిపారు. అన్ని డీలర్‌షిప్‌ల వద్ద ఉందని, బుకింగ్స్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. వాహనదారులు తమ సమీపంలోని డీలర్ వద్ద వివరాలను తెలుసుకోవచ్చని తెలియచేశారు.

9న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్

ప్రజాశక్తి-మైలవరం : ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల రాష్ట్ర హక్కుల సాధన కోసం ఈనెల 9వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. మైలవరంలోని రైతు సంఘం కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంపదంతా పెట్టుబడిదారులు, కార్పొరేటర్లకు దోచిపెడుతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర, గ్యారెంటీ చట్టం అమలు చేయాలని, పేద మధ్యతరగతి కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏకకాల రుణమాఫీ చేయాలని,60ఏళ్ల నిండిన వారందరికీ పెన్షన్ ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్లు విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని, ఏపీలో స్మార్ట్ విద్యుత్ మీటర్లను ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చాట్ల.సుధాకర్,రైతు సంఘం మండల



కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, జి కొండూరు సిఐటియు మండల కార్యదర్శి బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఉన్నతమైనవి



ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయ సంస్కృతీ సంప్రదా యాలు సమోన్నతమైనవని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల, వాసవి షైన్ విజయం సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల పేరుతో వేడుకలను శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు, మహిళాలలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్రృతిలో సంక్రాంతి అంతర్భాగమే అన్నారు. ప్రజాజీవనంలో గ్రామీణ సాంప్రదాయాలను సంక్రాంతి పర్వదినం ఆవిష్కరిస్తుందన్నారు. భారతీయ సంస్కృతి ప్రపంచంలో అత్యుత్తమమైనదన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటుగా సంస్కృతీ సాంప్రదాయాల గురించి వివరించేందుకు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాలలో వారం రోజులు ముందుగానే సంక్రాంతి హడావుడి ప్రారంభమైందన్నారు. వందలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ కష్ణవేణి, లక్ష్మీప్రసన్న వాసవి క్లబ్ అధ్యక్షురాలు దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిపి కె.శ్రీనివాసరావు

రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి : డిసిపి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను డిసిపి కె. శ్రీనివాసరావు సందర్శించారు. స్టేషన్ పరిధిలోని క్రైం కేసుల రివ్యూ కోసం స్టేషన్‌ను సందర్శించినట్లుగా డిసిపి తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పరిధిలో రెండు జాతీయ రహదారులు ఉండటంతో పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ జంక్షన్‌లను గుర్తించి ప్రమాద నివారణకు చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జూదాలను ఆడేవారిని ప్రోత్సహించే వారిని గుర్తించి బైండోవర్ కేసులు స్ట్రాంగ్ చేస్తామని తెలిపారు. కోడిపందాల బరులను ఇప్పటికే గుర్తించినట్లు వాటిలో జరుగకుండా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పి. శ్రీను, ఎస్సై పాపారావు పాల్గొన్నారు.



నాణ్యమైన ఇసుక అందించాలి

ప్రజాశక్తి-వత్సవాయి : సిపిఎం వత్సవాయి మండల కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాలనీ గహ నిర్మాణాలను నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావులు మాట్లాడుతూ గహ నిర్మాణాలకు లబ్ధిదారులకు వెంటనే 10 ట్రక్కుల ఇసుక కూపన్లు ఇచ్చి నాణ్యమైన ఇసుకను అందించాలని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం గహ లబ్ధిదా రులకు ఒక్కో ఇంటికి 1,80,000 నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు బి రాము, రవి పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం: ఎంఎంసి ఛైర్మన్ మస్తాన్

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పిస్తామని నందిగామ ఎఎంసి ఛైర్మన్ మస్తాన్ పేర్కొన్నారు. శనివారం నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నందిగామ ఎఎంసి ఛైర్మన్ మస్తాన్ మాట్లాడుతూ నందిగామ ప్రాంతంలో రైతులు పండించిన పత్తి,మిర్చి , అపరాలు, ధాన్యం,సుబాబులు పంటలకు కనీస గిట్టుబాటు ధర వచ్చేలా ఒకసారి రైతులతో సమావేశం వేస్తామని తెలిపారు. ఎఎంసి వైస్ ఛైర్మన్ నల్లమల్ల మురళీ,బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.



యువశక్తి బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఉత్తరాంధ్రలో ఈనెల 12 నిర్వహించే యువశక్తి కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పిలుపు నిచ్చారు. శనివారం 50వ డివిజన్లో దాసాంజనేయ స్వామిగుడిలో పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, 55వ డివిజన్ అధ్యక్షులు సోమీ గోవిందుల ఆధ్వర్యంలో ఇంటింటికి యువశక్తి కార్యక్రమాన్ని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ముబీనా, సాబింకర్ నరేష్, నూనె సోమశేఖర్, పిళ్ళా రవి దుర్గాప్రసాద్, మద్దిరాల కనకారావు, శంకర్, అనిత, రాజేంద్ర, రామారావు, మల్లెపు విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ సంస్కృతిని గౌరవించాలి

- లయోలాలో ఘనంగా జాతి దినోత్సవ వేడుకలు
- అలరించిన విద్యార్థుల సంప్రదాయ వస్త్ర ప్రదర్శన





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మన సంస్కృతీ, సంప్రదా యాలను గౌరవించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో జాతి దినోత్సవ వేడుకలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశం వివిధ జాతులు, మతాలు, సంప్రదాయాల సమ్మేళనమని అన్నారు. అన్ని సంస్కృతలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మన సంస్కృతీ, సంప్రదాయాలను తెలియచేసే విధంగా ఆంధ్రా లయోలా కళాశాల జాతి దినోత్సవ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా యువత మన సంస్కృతిని తెలుసుకోవాల్సిన అవసరం నేడు ఎంతయినా ఉందని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులను దరించి వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్, డీన్ డాక్టర్ సాయి మమత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



1న లోక్ అదాలత్

కలెక్టరేట్ (కృష్ణా): ఫిబ్రవరి 11న జిల్లాలోని పలు కోర్టుల్లో నిర్వహించే లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని 1వ అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు సూచించారు. కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, బ్యాంకింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం, కష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11.న నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కేసులు సత్వరం పరిష్కారానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బ్యాంక్‌లు, బిఎస్ఎన్ఎల్,సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె వి ఆర్ కృష్ణయ్య, ల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు,డి ఎస్ పి మహబూబ్ బాషా,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఎస్,ఆర్ కె.ప్రసాద్, వివిధ బ్యాంకు, బి ఎస్ ఎన్ ఎల్ అధికారులు పాల్గొన్నారు.

జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు

పెదపారుపూడి : మండలంలో కోడి పందాలు, పేకాట వంటి జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పకుంటామని పెదపారుపూడి ఎస్ఐ నాగ కళ్యాణి హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు. మండలంలో ఎక్కడైనా కోడి పందేలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు.

కాలనీలో రోడ్లు వేయాలి : సిపిఎం

గన్నవరం : సిపిఎం గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని చనుపల్లివారి గూడెం గ్రామంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను శనివారం నాయకులు సందర్శించారు. ఈ కాలనీలో ప్రధానమైన సమస్యలు రోడ్లు వేయటం ,వాటర్ పైప్ లైన్ వేసి మంచినీళ్ల సౌకర్యం



కల్పించాలని .ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న అమౌంట్ సరిపోక సగం లోనే ఆగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నిధులు కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి తోడ్పడాలని డిమాండ్‌చేశారు . ఇంకా గ్రామంలో అర్హత ఉండి ఇండ్ల స్థలం రానివారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం .వెంకటేశ్వరరావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తంబి అడుగుజాడల్లో నడవాలి

ఉంగుటూరు : బ్రదర్ జోసఫ్ తంబి నవదిన ప్రార్థనలు నాలుగోరోజైన శనివారం జరిగాయి. ఏలూరు జిల్లా పెదవేగి మండలం బ్రిందిసి భవన్, జానంపేట గ్రామం నుండి రెవ. ఫాదర్ దొడ్డ ప్రవీణ్ దివ్యపూజా బలిని సమర్పించారు. 'శ్రీసభ క్రైస్తవుల సమూహ ప్రయాణం (సైనోడాలిటీ) అనే అంశంపై మాట్లాడారు. ఫాతిమానగర్, పెదావుటపల్లి సంఘస్తులు కొనియాడారు. ప్రత్యేకంగా కతోలిక శ్రీసభ కోసం ప్రార్థనలు చేశారు. జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ రెవ. పాదర్ సుధాకర్ లారెన్స్ సందేశం ఇచ్చారు. మేరిమాత ప్రొవిన్షియల్ పాదర్ కరుణాకర్ కాసు, పాదర్ బసంత్, విచారణ కర్తలు మరియన్న కొమ్ముకూరి, సహాయక గురువులు ఆదూరి శౌరెడ్డి, ప్రవీణ్ గోపు, ఆరోక్యరాజు, పాదర్ జోసఫ్ పాలడుగు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లద్దె పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

గన్నవరం : మినుములో వస్తున్న లద్దె పురుగు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏవో లక్ష్మీ తేజశ్రీ రైతులకు సూచించారు. శనివారం గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం అధికారులతో కలిసి మినుము పొలాలను పరిశీలించారు. మినుములు పొగాకు లద్దె పురుగు అధికంగా ఉండడాన్ని గమనించారు. ఈ సందర్భంగా డిఆర్‌సి జ్యోతి రమణి మాట్లాడుతూ లద్దె పురుగు నివారణకు పూతకు 20 రోజులు ముందు వేప నూనె పిచికారీ చేయాలన్నారు. పురుగు ఉధతి ఎక్కువగా ఉంటే స్పైనోసార్డ్ మూడు గ్రాములు తగిన నీటిలో కలిపి చల్లాలన్నారు.

బందరు పోర్టుకు పర్యావరణ అనుమతులు : బాలశౌరి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కేంద్ర పర్యావరణ, అటవీ, క్లైమేట్ చేంజ్ మంత్రి భూపేంద్ర యాదవ్ కు జిల్లాలోని గ్రీన్ ఫీల్డ్ నాన్ మేజర్ పోర్టును అభివృద్ధి పరచడానికి అవసరమైన పర్యావరణ అనుమతులను మంజూరు చేయాల్సిందిగా లేఖలో కోరామని బందరు ఎంపి బాలశౌరి అన్నారు. సదరు పర్యావరణ అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్ నుండి నవంబర్ 7న ప్రతిపాదనలు అందాయని పేర్కొన్నారు.



ఈప్రతిపాదనలు నవంబర్ 18 న ఎక్స్పర్ట్ అప్రైసల్ కమిటీ (ఈఏసి) సక్రమంగానే ఉందని ధవీకరించిందని మంత్రి తెలియచేశారన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ తుఫాను పీడిత ప్రాంతం కావడంతో సైట్ పరిశీలనకు నిర్ణయం తీసుకొని ఒక సబ్ కమిటీ డిసెంబర్ 19, 20 తేదీల్లో ప్రతిపాదిత పోర్ట్ ప్రాంతంలో పర్యటించాయన్నారు. ఈఏసి సమావేశంలో లేవనెత్తిన ఇతర పరిశీలనలకు సంబంధించిన సమాచారం సమర్పించాలని మారిటైం బోర్డును కోరామన్నారు. కేంద్ర ప్రభుత్వం కోరిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిందని తెలిపారు. ఢిల్లీలో ఈనెల 13 న జరగబోవు సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. బందరు పోర్ట్ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అవుతాయని భరోసా ఇచ్చారు.

ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి : జోగి

ప్రజాశక్తి-పెడన

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని అందుకనుగుణంగా మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. పెడన మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి అధికారులు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు పక్రియ చేయటం ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోందని స్థానిక నాయకులు ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకురాగా అవకాశం ఉన్న చోట ఆఫ్లైన్ లో కొనుగోలు చేయడానికి దష్టి సారించాలని మంత్రి జోగి రమేష్ అధికారులు సూచించారు. మంత్రి రమేష్ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి ఈ మేరకు సౌలభ్యం ఉన్నచోట ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం శ్రీధర్, డీఎస్.ఓ పార్వతి, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు–పేదలందరికి ఇళు



ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపిడిఓ శేషగిరిరావు

పథకంలో భాగంగా వైఎస్సార్, జగనన్న కాలనీల్లో ఇళల నిర్మానాలను వేగవంతం చేయాలని ఎంపిపిడిఒ శేషగిరిరావు కోరారు. ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి గ్రామంలోని జగనన్న హౌసింగ్ లే అవుట్‌ను అసిస్టెంట్ ఇంజనీర్, హౌసింగ్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిరావు గృహ నిర్మాణల లబ్దిదారులతో మాట్లాడారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన నీరు , కరెంటు ఏర్పాటు చేయటానికిగాను సంబంధింత అధికారులతో మాట్లాడి త్వరిగ పూర్తి చేయాలని ఆదేశించారు.



విసి ఆచార్య కెబి చంద్రశేఖర్ దంపతులను సత్కరిస్తున్న యూనివర్శిటీ ప్రతినిధులు

కృష్ణా విసికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వ విద్యాలయంలో శనివారంతో పదవి కాలం ముగించుకొన్న ఉప కులపతి ప్రొఫెసర్ కె బి చంద్రశేఖర్‌కు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. జనవరి, 08, 2020న ఛార్జ్ తీసుకున్న ఉప కులపతి 07-01-2023 వరకు పదవిలో కొనసాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ డి.సూర్యచంద్రరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీలో సదుపాయాల కల్పనకు చంద్రశేఖర్ కృషి చేశారన్నారు. ఇంకా రూ.60 కోట్లతో వివిధ అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం విసి దంపతులను శాలువాలతో, గజమాలతో సన్మానించి,మెమెంటో లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శానిటరీ సిబ్బందికి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయ శానిటరీ సిబ్బందికి కోడూరు మండలం రెడ్ క్రాస్ శాఖ తరపున శనివారం కిట్లు, మాస్కులు శనివారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా



కిట్లు పంపిణీచేస్తున్న వేజెండ్ల శ్రీనివాసరావు

కోడూరు మండలం రెడ్ క్రాస్ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ శాఖ వారు అందించిన శానిటరీ కిట్స్ పంచాయతీ సిబ్బందికి అందజేశామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కోడూరు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గతంలో అగ్ని ప్రమాద బాధితులకు వంట సామాగ్రి, దుప్పట్లు, నూతన వస్త్రాలు అందిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ కోడూరు మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, కోశాధికారి తోట గోపి, సభ్యులు రేపల్లె యోగ ప్రకాష్, జొన్నా రవిశంకర్, కంచర్లపల్లి వెంకట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల అక్రమాలను నిరోధించాలని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లోనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ ఎపి కౌలు రైతు సంఘం



ధర్నాలో పాల్గొన్న నాయకులు

మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎపి కౌలు రైతుల సంఘం నాయకులు బి.వి.శ్రీనివాస్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల అక్రమాలను అరికట్టాలని, రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు చేయాలనీ, సంచులు అందించడంలోనూ, రవాణా చేయడంలో ధాన్యం రేటు నిర్ణయించడంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ మహమ్మద్ రహిమాన్ మస్తానాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దావులూరి అజయ్, కోటేశ్వరరావు, దార నిరంజనరావు,కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

17 లోగా అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఐసిడీస్ ప్రాజెక్ట్ బందరు, పెడన (అర్బన్) అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు కోసం ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ టి.జి పద్మావతీ ఒక ప్రకటనలో కోరారు. అంగన్వాడీ కార్యకర్త పోస్ట్ కోసం మచిలీపట్నంలోని 23వ వార్డ్ చిన్న ఉల్లింగిపాలెం, 20 వార్డు సకల నగర్–1, అంగన్వాడీ సహాయకురాలుకు 32వ వార్డు చింతగుంటపాలెం - ఎస్టీ, 42వ వార్డు మందుల గూడెం, 10వ వార్డు సుకర్లాబాదు- ఎస్టీ, 31వ వార్డు శారదానగర్–1, 38 వ వార్డు గొడుగుపేట, 20 వ వార్డు సకలనగర్ –1, 29 వ వార్డు దేశాయిపేట, గడ్డి బజారులో పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అలాగే పెడన మున్సిపాలిటీలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు కొరకు 9వ వార్డ్ కట్లపాలెం, అంగన్వాడీ సహాయకురాలు పోస్టుల నిమిత్తం 20వ వార్డు కొత్తపేట, 7వ వార్డు గున్నంపల్లిలో ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి తప్పక పాసై ఉండాలన్నారు.

దళితుల ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలి

కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కాంత్రికుమార్

ప్రజాశక్తి - విజయవాడ : 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం చెల్లదంటూ ఓవర్ లోడు పేరుతో దళితులకు ఇస్తున్న నోటీసులను విరమించుకొని యధావిధిగా జగజ్జీవన్ జ్యోతి విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు గుండిమెడ క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే దళితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం గురికాక తప్పదని పేర్కొన్నారు. మొగల్రాజపురం తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఓవర్ లోడు అధికంగా ఉందని లైట్లు, ఫ్యాన్ ఉపయోగిస్తున్న సాధారణ కుటంబాలకు నోటీసులు ఇచ్చి వెంటనే కట్టాలని, లేకపోతే కనెక్షన్ తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడాన్ని మానుకోవాలని కోరారు. అర్హులైన ఎస్సీ ఎస్టీలందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రకరకాల రూపాల్లో తూట్లు పొడిచి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఎస్‌సి కాలనీలలో నివాసం ఉండటం లేదని, ఓవర్ లోడ్ ఉందని నోటీసులిచ్చి 7 రోజుల్లో డబ్బులు కట్టాలని, లేకపోతే కరెంట్ కట్ చేస్తామని నోటీసులు ఇవ్వటం దుర్మార్గమని పేర్కొన్నారు.

శ్రీనివాస్ గౌడ్‌క్ మద్దూరి నగేష్ బాబు స్మారక కవితా పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 2020 -2022 సంవత్సరానికి గాను మహాకవి మద్దూరి నగేష్ బాబు స్మారక కవితా పురస్కారానికి పి.శ్రీనివాస్ గౌడ్ రచించిన కవితా సంపుటి 'ధైర్యవచనం' ఎంపికైనట్లు కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పురస్కారం కింద కవికి రూ.5 వేల నగదు బహుమతిని అందిస్తున్నట్లు పేర్కొంది. అలాగే మరో ఐదు కవితా సంపుటాలు స్ఫూర్తి పురస్కారాలకు ఎంపికయ్యాయని తెలిపింది. సరికొండ నరసింహరాజు పుస్తకం 'నెత్తుటి పాదాలు', డాక్టర్ గూటం స్వామి రచించిన 'తిప్పుడు పొట్లం', అవనిశ్రీ రచించిన 'ధిక్కార ఖడ్గం', అమూల్య చందు కవితా సంపుటి 'ఒంటి రొమ్ము తల్లి', సుంకర గోపాల్ రచించిన 'మా నాయిన పాట' ను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ స్ఫూర్తి పురస్కారాల బహుమతి కింద ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు బహుమతి అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఠాగూర్ గ్రంథాలయంలో జరిగే సభలో నగదు బహుమతి, జ్ఞాపికతో కవులను సత్కరిస్తామని తెలిపింది.

వణుకూరులో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం వణుకూరు ప్రాంతంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లేఅవుట్లో ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. ఇంకా జరగాల్సిన గహ నిర్మాణాల మౌలిక వసతుల పనులను వేగవంతం చేసి లబ్దిదారులకు గహ నిర్మాణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సిఆర్‌డిఎ ఇఇ ప్రవీణ్ కుమార్, లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్ టి.శ్రీనివాసు, హౌసింగ్ డిఇ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల హక్కులను హరించే జిఒను తిప్పికొట్టాలి

మొదటి పేజీ తరువాయి

రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐలు రాష్ట్ర నాయకులు ఆర్.వెంకట్రావ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ 1861లో బ్రిటీష్ ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని వైసిపి ప్రభుత్వం జీఓ నెంబర్ ఒకటి పేరుతో తెరపైకి తెచ్చిందన్నారు. ఆందోళనలు లేకపోతే ఏ ప్రభుత్వమూ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని గుర్తు చేశారు. మాజీ ఎంపి, టిడిపి కష్ణా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా జగన్మోహన్ రెడ్డి కాలరాస్తున్నారని, దీనిలో భాగంగానే ఇటువంటి ప్రజావ్యతిరేక జిఒలు తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వాదులంతా దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులను నొక్కేయడానికి ప్రభుత్వం ఇటువంటి జీవోలను తెస్తోందని మండిపడ్డారు. కందుకూరు సంఘటన సాకుగా చూపి ఇటువంటి జీవోలు విడుదల చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. నిరసనలు తెలియజేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజద్రోహం కేసులన్నీ బయటకు తీసుకువస్తున్నారని విమర్శించారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకష్ణ మాట్లాడుతూ ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు అమలు చేసిన వారు చరిత్రలో నిలిచిన దాఖలాలు లేవన్నారు. హిట్లర్ పాలనను తలపిస్తున్న జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ ఇలాంటి జీవోలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తాయన్నారు. ఐలు జిల్లా అధ్యక్షులు వేము కోటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి టీవీ గోపాలరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. టిడిపి రైతు విభాగం నాయకులు గోపు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.పవన్ కుమార్, ఐద్వా నాయకురాలు పి.లక్ష్మి, కొడాలి సుజాత, సిపిఐ నాయకులు లింగం పిలిఫ్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల ప్రసాద్, మొవ్వ బార్ అసోసియేషన్ నాయకులు వేణు, పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, బిఎస్ఎన్ఎల్ నాయకులు బసవ పున్నయ్య, ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.ధనుంజయరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజేష్, ఐసిఇయు నాయకులు టి.చంద్ర పాల్, ఆవాజ్ నాయకులు యూనస్, న్యాయవాద గుమస్తాల సంఘ నాయకులు పి.వి.ఫణి కుమార్, ట్రాన్స్‌పోర్ట్ రంగ యూనియన్ నాయకులు ఎం.పోలినాయుడు, సిహెచ్.రాంబాబు మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు.



సంగీత విభావరి కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గోళ్ల నారాయణరావు, గుండు నారాయణ, రాజు తదితరులు

9న సంక్రాంతి సంగీత విభావరి

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతి సందర్భంగా ఈనెల 9వ తేదీన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం)లో లలిత సంగీత విభావరి జరుగుతుంది. నాద వినోద మ్యూజిక్ అకాడమీ (యుఎస్ఎ), జాషువా సాంస్కృతిక వేదిక, పోలవరపు సాంస్కృతిక సమితి, గంగాధర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, సుమధుర కళా నికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత విభావరిలో సుప్రసిద్ధ గాయని, ప్రవాసాంధ్ర కోయిల మణి శాస్త్రి సినీ సంగీత గీతాలను ఆలపిస్తారని సుమధుర కళానికేతన్ కార్యదర్శి పి భాస్కర శర్మ తెలిపారు. ఇంకా చంద్ర తేజ, వినోద్ బాబు, శేషు కుమారి పాటలను ఆలపిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమాన్ని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభిస్తారని, మెప్మా సిఇఒ ఇంతియాజ్ అహ్మద్, రాష్ట్ర పారిశ్రామిక అభివద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండి పుణ్యశీల, బాలాంత్రపు ప్రసూన తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఘంటసాల జీవిత సాఫల్య పురస్కారాన్ని మణి శాస్త్రికి అందజేస్తామని భాస్కర్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా సంగీత విభావరి పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No.1752/2019, A.O.P.No.245/2018

BETWEEN:
శ్రీరాం సిటీయూనియన్ ఫైనాన్స్ కంపెనీ,
జగ్గయ్యపేట ..... DHR.
And
మేడేపల్లి మధుబాబు ..... JDR.
To
మేడిపల్లి మధుబాబు తండ్రి నాగేశ్వరరావు, ఇంటి నం.31-260, నందిగామ, JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.18.1.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.18.1.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ యిలాకా, నందిగామ మండలం, నందిగామ తాలుకు, ఆర్.యస్.నం.462/1 దాఖలా య.5.93 సెం॥ల మింజుమలె య.0.28 సెం॥ల 815 చ॥ లింకులు, ఆర్.యస్.నం.465 దాఖలా య.5.04 సెం॥ల మింజుమలె య.0.49 సెం॥ల 417 చ॥ లింకులు, వెరశి య.0.78 సెం॥ల 232 చ॥ లింకుల మింజుమలే య.0.05 సెం॥ల 304 చ॥ లింకులు లేక 256.713 చ॥గ॥లు స్థలం హద్దులు.
తూర్పు : వడ్డెల్లి సాంబశివరావు గారి దారి
దక్షిణం : పుచ్చకాయల కోటయ్య గారి స్థలం
పడమర : బజారు
ఉత్తరం : ప్లాటు నం.6 స్థలం
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.15,00,000/-
అమీనా కిమ్మత్తు -రూ.15,00,000/-
నందిగామ,
ది.2.1.2023 **T.V.V.S.SARMA, ADVOCATE, NANDIGAMA.**

నా క్లయింటున్నూ విజయవాడ ఆర్.ఆర్.అప్పారావు వీధిలో గల ది.దుర్గా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రిప్రెజెంటెడ్ బై C.E.O./Secretary వారి సంజయిషి పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా..

నా క్లయింటు వద్ద విజయవాడ కేదారేశ్వరపేట 4వ లైను, డోర్ నెం: 18-6-41/బి వాస్తవ్యులు ముక్కు వెంకట రెడ్డి గారి కుమారుడు ముక్కు కొండారెడ్డిగారు వారి ఇంటి దస్తావేజులను డిపాజిట్ చేసి నా క్లయింటు బ్యాంకునందు లోను నెం. 15905 గా ఋణము పొందివున్నారు. దరిమిల వారి సంతతి అయిన ముక్కు రామకృష్ణారెడ్డి గారు, ఒట్టి విజయ గారు, సానికొమ్ము శ్రీదేవి గారు నా క్లయింట్ బ్యాంక్‌కు వచ్చి పై తెలిపిన లోన్ నెం. 15905 తాలుకు బాకీ మొత్తాన్ని పూర్తిగా తీర్మానం చేసి సదరు ముక్కు కొండారెడ్డి గారు 09-10-2015 నా కాలం చేసినారు అన్ని వారి ముఖ్య వారసులలో వారి భార్య ముక్కు సాలమ్మ వారి చనిపోవుటకు ఒక్క సంవత్సరము ముందట అనగా 15-10-2010న ఎచ్చటకో వెళ్లి తప్పిపోయి వున్నారని తదుపరి వారికై వెతుకులాట చేసిన ప్రయోజనం లేదని ది.19-10-2010న సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ చేసినందుకు గాను వారు కేసు నెం. 461/2010గా మిస్సింగ్ కేసు రిజిష్టర్డ్ చేసినట్లుగా తదుపరి పోలీసు వారు Not Traced Certificate ఇచ్చినట్లుగా తెలియజేస్తు తదుపరి ముక్కు కొండారెడ్డి సాలమ్మ గార్ల ఆఖరి కుమార్తె అయిన ముక్కు సూర్యకుమారి గారు అవివాహిత గా 23-09-2020న కాలం చేసినారని తెలియజేస్తూ సదురు ముక్కు కొండారెడ్డి గారి ఆస్తులకు పై ముగ్గురు మాత్రమే మిగిలివున్న వారసులని తెలియజేస్తూ నా క్లయింటు బ్యాంకు నందు లోను నెం. 15905లో గల కొండారెడ్డి గారు డిపాజిట్ చేసిన దస్తావేజులువారికి ఇప్పించవలసినదిగా కోరియున్నారు. కావున సదురు ముక్కు సాలమ్మ గారి జాడ ఎవరికైనా తెలిసిన యెడల లేదా ముక్కు సాలమ్మగారు బ్రతికివున్న యెడల వారు కాని వారి తరుపు ఎవరైనా కాని వ్రాతపూర్వకంగా నా కయ్లింటు బ్యాంక్‌కు 7 రోజులలో తెలియజేయగలరు. అలాగే ముక్కు సూర్యకుమారి గారి తాలూకు ఇతర వారసుల వున్న యెడల వారలకు ఎటువంటి క్లెయిములు వున్న యెడల అలాగే దివంగత ముక్కు కొండారెడ్డి గారు నా క్లయింటు బ్యాంకులో డిపాజిట్ చేసిన దస్తావేజులను పై తెలిపిన వారి ముగ్గురు వారసులకు ఇచ్చుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపాలు క్లెయిములు, మైనరుదావా తగదాలు, అటాచ్‌మెంట్ వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది లగాయతు వారము రోజులలోపు నాకు గాని, నా కయ్లింటు బ్యాంక్ వారికి గాని వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. ఆ తదుపరి వచ్చు ఎటువంటి క్లయిములు నా క్లయింటు బ్యాంకును బద్దులు చేయజాలరని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
రాంపిళ్ళ శ్రీనివాసరావు,
న్యాయవాది,
9-76-36, ఎన్.వి.స్ట్రీట్, కొత్తపేట,
విజయవాడ-1.
సెల్: 9397811733.

సి.పి.సి ఆర్డర్ - 21 రూల్ 52
నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 17/2016
ఓ.యస్.299/2013.

బిట్వీన్:
ది ఆంధ్రాబ్యాంక్ ఫార్మర్స్ సర్వీసు కో-ఆపరేటివ్ సొసైటి ధూళిపాళ్ళ. రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరక్టర్ ....డి.హెచ్.ఆర్.(వాది)
మరియు
1. ద రీజనల్ మేనేజర్ (డి.ఇ)
నోసిల్ క్రాప్ ప్రొటక్షన్, విజయవాడ.
2. శ్రీ గాయత్రి ఏజెన్సీస్, రిప్రజెంటెడ్ బై ఇష్యూ ప్రొ॥ ఆళ్ల చంద్రశేఖర్
....జె.డి.ఆర్‌లు (ప్రతివాదులు)

టు
1వ జె.డి.ఆర్: ద రీజనల్ మేనేజర్ (డి.ఇ)
నోసిల్ క్రాఫ్ ప్రొటక్షన్, వైట్‌హౌస్, బందర్‌రోడ్, ఆలిండియా రేడియో స్టేషన్ ఎదురు విజయవాడ-2. యన్.టి.ఆర్.జిల్లా (కృష్ణా.జిల్లా)

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీపై వాది దావా చేసి డిక్రీ పొంది సదురు డిక్రీ బాకీని రాబట్టుకొను నిమిత్తం పై నెంబరున ఇ.పి. దాఖలు చేసి మీ తాలూకు సి.ఐ.టి.ఐ.బ్యాంకు ముంబాయి పోర్టు బ్రాంచిలో అకౌంటు నెం. డైన్ 0000722351 లో ఉన్న డబ్బును పై డిక్రీబాకీ క్రింద రాబట్టుకొనుటకు జప్తుచేయమని కోరగా, మీ నోటీసు నిమిత్తం ది. 20-02-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. గాన వాయిదా రోజు ఉదయం గం.10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరుగారి ద్వారాగానీ పైకోర్టు వారి ఎదుటగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు సదురు ఇ.పి.లో ఇతర చర్యలు జరుపబడునని తెలుసుకొనగలరు.

వాయిదా ది 20-02-2023వ తేదీన
(కోర్టు వారి అనుమతితో)
నోట్: ఈ ప్రకటన దాఖలుచేయు నిమిత్తం ది.18-01-2023 వాయిదా అయి ఉన్నది.

డి.బాపయ్య చౌదరి
నేచర్ డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్

డాక్యుమెంట్ పోయినవి

నేను మాదల రాంబాబు, S/o Siva Shankar Rao, R/o Dr.No. 1-21, Madala vari gudem Surampalli, Ganavaram, Krishna- AP-521212

నేను 3-01-2023 గన్నవరం ఎంఆర్ఓ ఆఫీసులో పనివుండి గన్నవరం వచ్చినాను. అప్పుడు జిరాక్స్ అవసరం అయ్యి జిరాక్స్‌షాప్‌లో డాక్యుమెంట్స్ జిరాక్స్ తీసుకున్నాను. మరల నా గ్రామం మాదలవారిగూడెం తిరిగి వచ్చాను. ఆ సమయంలో నా వద్ద వున్నటువంటి వ్యవసాయ భూమికి సంబంధించిన డాక్యుమెంట్ 1683/ 1971 ఎస్ఆర్ఓ, గన్నవరం ద్వారా వచ్చిన నా డాక్యుమెంట్ కనిపించలేదు. నేను తిరిగి గన్నవరం వచ్చి అన్ని ప్రదేశాల్లో వెతికాను. కాని సదరు డాక్యుమెంట్ కనిపించలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయ ప్రార్ధన.

మాదల రాంబాబు
సెల్: 9701122824

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No.118/2020, A.O.P.No.422/202016

BETWEEN:
శ్రీరాం సిటీయూనియన్ ఫైనాన్స్ కంపెనీ,
జగ్గయ్యపేట .... DHR.
And
అట్లూరి శ్రీనివాసరావు ... JDR.
To
అట్లూరి శ్రీనివాసరావు తండ్రి శివాజీరావు, ఇంటి నం.2-71, ఇందుపల్లి, JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.17.1.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.17.1.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

ఎన్‌టిఆర్ జిల్లా, కంచికర్ల సబ్ రిజిస్ట్రీ యిలాకా, వీరులపాడు మండలం, పొన్నవరం తాలుకు, ఆర్.యస్.నం.164/2ఏ1 దాఖలా య.1.35 సెం॥ల మింజుమలె 711 చ॥ గ॥లు స్థలం హద్దులు.
తూర్పు : నాగార్జున సాగర్ కాలువ
దక్షిణం : జాయింటు దారి పడమర : మధిర రోడ్డు
ఉత్తరం : పోలిశెట్టి సుబ్బారావుగారి భూమి.
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు - రూ.15,00,000/-
నందిగామ,
ది.2.1.2023 **T.V.V.S.SARMA, ADVOCATE, NANDIGAMA**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 44/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
SREEDHAR BABU GUJJALA & Other
.... Opponents

To
1. SREEDHAR BABU GUJJALA,
S/o. Sudhakar, aged about: 40years,
Occ: Head Constable SPF-2526,
R/o. Q NO 332-B,PYLONE COLONY,
NAGARJUNA SAGAR, Nalgonda,T.G.
2. MADHU ATHI, S/o.SAIDAIAH A,
aged about 29 years, Occ: Constable SPF-4338,
R/o. 3-59, BOTHALAPALEM, PALKAREEDU MD, NALGONDA,T.G.
3. RAVI KUMAR VENNA,
S/o.SATYANARAYANA V,
aged about 40 years, Occ: Head Consable SPF-1960, R/o. 18-11/2-13, 5TH LINE, KEDERESWARAPET, VIJAYAWADA, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.


Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

జిఓ 1ని వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి - మోపిదేవి

వైసిపి ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. అఖిలపక్ష పార్టీల పిలుపుమేరకు శనివారం మోపిదేవి తహసిల్దార్ కార్యాలయం వద్ద జీవో ఒకటిని రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోపిదేవి తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం



మొవ్వలో

మోపిదేవి మండల కన్వీనర్ బండి ఆదిశేషు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు ధోరణిని అవలంబిస్తోందన్నారు. దీనికి నిదర్శనమే ప్రతిపక్ష పార్టీల ర్యాలీలు, పాదయాత్రలు, సభలు వంటి వాటిని అడ్డు అడ్డుకోవడానికి ప్రభుత్వం జీవో ఒకటిని ప్రవేశపెట్టిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నాటి ప్రభుత్వాలు ఇదేవిధంగా జీవోలు చేస్తే నేడు ముఖ్యమంత్రి అయ్యేవారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకొని చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు, ధోని సహదేవుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది రామ్మోహన్రావు, కామకోసూరు రామాంజనేయులు, సిపిఐ నాయకులు బండి రామకృష్ణారావు, మోపిదేవి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవోను తీసుకొచ్చిందని అఖిలపక్ష నేతలు ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం



చల్లపల్లిలో

చల్లపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 1 ప్రతులను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, మండల నాయకులు మహమ్మద్ కరిముల్లా, లంకపల్లి సత్యం, మేడేపల్లి వెంకటేశ్వరరావు, వెనిగళ్ళ వసంతరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, బందారు వెంకటేశ్వరరావు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు, రావి బాబూరావు, కొడాలి నాగమల్లేశ్వరరావు, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, బి.కనకదుర్గ, నాగమణి, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, రావి చిట్టి, జల్లూరి ప్రసాద్, షేక్ నబీషోరీ, మోర్ల ప్రసాద్, గోవాడ చంటి, బి.కనకదుర్గ, వార్డుసభ్యులు అంబటి భువనేశ్వరరావు, షేక్ సిలార్, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ పాలన అసమర్ధంగా ఉందనీ, ప్రజల సమస్యలు ఏమాత్రం పరిష్కారానికి నోచుకోవటం లేదని టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి విమర్శించారు. ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. యూనిట్ ఇంచార్జి వేణిగళ్ల రాంబాబు, బివిఎవ అనుమోలు జనార్ధనరావు, నాగభూషణం, దుగ్గిపేట రామకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉంగుటూరులో

13లోగా నష్ట పరిహారానికి దరఖాస్తు చేసుకోవాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

216 జాతీయ రహదారి నష్ట పరిహారం రానివారు ఈ నెల 13వ తేదీలోగా కలెక్టరు కార్యాలయంలో అర్జీదాఖలు చేసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టరు డాక్టర్ అపరాజిత సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా 216 జాతీయ రహదారి అభివృద్ధికి కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో పట్టా భూములను సేకరించామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి రైతులందరికీ నష్టపరిహారం ఇప్పటికే చెల్లించామని పేర్కొన్నారు. అయితే కొంత మంది రైతులు పరిహారం అందలేదని, డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై స్పందన కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. 216-జాతీయ రహదారికి సంబంధించి నష్ట పరిహారం అందని వారు, ఇతరత్రా ఎలాంటి సమస్యలున్నా సంబంధిత డాక్యుమెంటు ధృవీకరణలతో ఈ నెల 13లోగా జిల్లా కలెక్టరు వారి కార్యాలయ ఆఫీసు పని వేళల్లో అర్జీలు దాఖలు చేసుకోనవచ్చని. జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తెలిపారు.

మినుము సాగుపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ క్లబ్‌లో సుమిటోమో కంపెనీ ఆధ్వర్యంలో మినుము పంటపై రైతులకు అవగాహనా సదస్సును నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ



మాట్లాడుతున్న సింగంశెట్టి ఆదినారాయణ

తెలిపారు. సుమిటోమో కంపెనీ జోనల్ డిమాండ్ జనరేషన్ మేనేజర్ రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ మినుము పంటలో వచ్చే చీడపీడలు, తెగుళ్ల నివారణకు సుమిటోమో ఉత్పాదనలు లానో, హరు, హెూషి అల్ట్రా, టాబోలి, కిటోషి వాడటంతో మినుము పంటలో ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు పొందొచ్చునని వివరించారు. సుమిటోమో రీజనల్ మేనేజర్ గాయం రాములు మాట్లాడుతూ సుమిటోమో కంపెనీ గురించి రైతులకు విలువ పంటపై అధిక దిగుబడి ఎలా సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో టెంటిరీ మేనేజర్ దాసు, ఎంపిడిఒలు పులిప్రసాద్,తిరుపతయ్య, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

బధిర ఉద్యోగుల సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బధిరుల ఉద్యోగుల సంఘం కేలండర్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష ఆవిష్కరించారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లా బధిర ఉద్యోగుల 2023 నూతన కేలండర్‌ను శనివారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లా బధిరుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్.పాండురంగారావు, సహాయ అధ్యక్షుడు బి.లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యక్షులు డి.శివశంకర్, కార్యదర్శి టి.టి.దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ షేక్ ముస్తఫా, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, దర్శి నాగదీప్తి, కార్యవర్గ సభ్యులు పి.కృష్ణకుమారి. వి.గ్రేయకుమార్, ఎస్.వి.శాస్త్రి కేలండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామానికి చెందిన కొల్లాటి రాము ఇటీవల ఆటో ప్రమాదంలో మతి చెందారు. వైయస్సార్ భీమా తక్షణసాయంగా మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలును సర్పంచ్ చింతా శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కొప్పనాతి వెంకటేష్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



వైఎస్సార్ బీమా పరిహారాన్ని అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : వైసిపి

ప్రజాశక్తి - మొవ్వ

కుల, మతాలకు అతీతంగా ప్రాంతీయ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ ఫించన్ కానుక పంపిణీ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మొవ్వలో క్షేత్రయ్య కళ్యాణమండపంలో నూతన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఏటేటా రూ. 250 చొప్పున పెంచుతూ ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ. 2750 అందిస్తున్నారన్నారు. వచ్చే ఏడాదికి ఆ మొత్తం రూ. 3000లకు చేరుతుందన్నారు. మండలంలో 266 కొత్త పింఛన్లు మంజూరుగాకా గతంలో 3000కు పైగా పింఛన్‌లు లబ్ధిదారులకు అందిస్తున్నారన్నారు. తొలుత నేతలు లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి ఫొటోలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండేటి ఇందిర, జెడ్‌పిటిసి ఆర్.పార్వతి, వైస్ఎంపిపి కందుల వెంకట కోటేశ్వరరావు, సర్పంచ్ టి.పూర్ణచంద్రరావు, ఎంపిడిఒ కె.సుధాప్రవీణ్, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, పలువురు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీచేస్తున్న ప్రజాప్రతినిధులు

యువశక్తి గోడపత్రికల ఆవిష్కరణ

కోడూరు : ఈనెల 12వ తేదీ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగే యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడారు. జనసేన పార్టీ యువశక్తి పేరుతో ఈనెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారన్నారు. అనేక మంది యువత ఆంధ్ర రాష్ట్రంలో ఉపాధి కల్పన లేక వలస పోతున్నారని, ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ కూడా ఇవ్వడం లేదని, లక్షలాదిమంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. పిట్ట లంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు,మండల పార్టీ ఉపాధ్యక్షులు జరుగు ఆదినారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కోట రాంబాబు, మండల పార్టీ కార్యదర్శి ఆలమూడి సురేష్,మెడ పిచ్చయ్య సంయుక్త కార్యదర్శి బడే రాజశేఖర్, సజ్జ మల్లికార్జునరావు, రేపల్లె రామ్మోహన్రావు, కోట చంటి ,వాకా చంటి , బడే లక్ష్మణ ,తోపాటు మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-గన్నవరం

వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, జీవనశైలి మనలను ఎన్నో జబ్బుల భారి నుండి కాపాడతాయని పిన్నమనేని సిద్ధార్థ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సి.అంజనీ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న యువజన వారోత్సవాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,గన్నవరం శాఖ అధ్యక్షతన జరిగిన వ్యక్తిగత పరిశుభ్రత - ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. యుక్త వయస్సు నుండే ఆరోగ్యకరమైన అలవాట్లు కలిగి వుంటే, పెద్ద వయస్సులో కూడా మన ఆరోగ్యాన్ని కాపాడు కోగలుగుతామని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ బి.పద్మావతి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన యువత దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ మాధవి, కళాశాల సిబ్బంది వి.కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సి.అంజనీకుమార్

కెఎల్ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షా ఫలితాల విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబందించి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహంచే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్ధసారధి వర్మ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 50 వేల మందికి పైగా పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. కె ఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో మెరిట్ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు ఇంటర్ మార్కులు, జెఈఈ పరీక్షల్లో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా తమ క్యాంపస్ లలో ఇంజనీరింగ్ కోర్సులలో చేరాలనుకునే విద్యార్థులకు 10 శాతం నుంచి 100 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు రెండవ విడత ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు, మెరిట్ స్కాలర్ షిప్ వంటి వివరాలతో పాటు యూనివర్సిటీ సాధిస్తున్న క్యాంపస్ ప్లేసెమెంట్స్, జాతీయ స్థాయి అవార్డ్స్, వసతులు వంటి పూర్తి వివరాలను www.kluniversity.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని చెప్పారు. ఈ



సమావేశంలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల నిర్వహణ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.



వైభవంగా నటరాజస్వామి కళ్యాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై శ్రీ శివకామ సుందరీ సమేత శ్రీ నటరాజ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మహామండపం ఏడవ అంతస్తు నందు ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదంపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్య ముల నడుమ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ, నటరాజ స్వామి వారి కల్యాణ వంశ పారంపర్య ధర్మకర్త చెన్నాప్రగడ విజయలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి అవకాశాలు

- బెస్ట్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో శాప్ ఛైర్మన్ బైరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ పరంగా మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం క్రీడలకు విద్యకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అన్నారు. గురునానక్‌నగర్‌లో భరత్ స్పోర్ట్స్ క్లబ్ క్రికెట్ అకాడమిని శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యతను పెంచుకోవాలన్నారు. క్రీడాకారుడిగా మంచి ఉన్నత స్థాయికి వెళ్లివచ్చని అంతేకాకుండా క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకువచ్చి గౌరవాన్ని పెంచుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎ.రాకేష్, వైసిపి విజయవాడ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సిఇవో ఎం.వెంకట శివారెడ్డి, భారత్ బెస్ట్ స్పోర్ట్స్ క్లబ్ క్రికెట్ అకాడమి డైరెక్టర్లు త్రినాథ్ నండూరి, మద్దినేని శ్రీనివాస్, బత్తుల సుందరరెడ్డి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



13 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి కష్ణాజిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ ఈడా వేదాద్రి తెలిపారు. తమ సంస్థ పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోషల్ సర్వీస్ సంస్థలకు మద్దతుగా ఈసారి సంక్రాంతి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన అవుట్ డోర్ షటిల్ క్రీడాకారులు మాత్రమే టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9491596677 మొబైల్ నంబర్‌ను సంప్రతించలని వేదాద్రి కోరారు.

హ్యాండ్‌బాల్ పోటీల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : ఈ నెల13,14 తేదీల్లో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు విజయవంతం చేయాలని గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ నిర్వాహకులకు హితవు చెప్పారు.శనివారం కష్ణా జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు విజయవాడ రూరల్ మండలం నిడమానూరు సచివాలయంలో పోటీల కరపత్రాలను వంశీ ఆవిష్కరించారు. విజయవాడ రూరల్ జడ్‌పిటిసి సువర్ణ రాజు, గన్నవరం జడ్‌పిటిసి ఎలిజబత్ రాణి, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్‌ల పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21,22,23 వార్డులలో మున్సిపాలిటీ ఉచితడస్ట్‌బిన్‌ల పంపిణీ శనివారం చేపట్టారు. 21వ వార్డులో వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌చార్జ్ కన్నెకంటి వెంకటరత్నం 22 మరియు 23 వార్డు పరిధిలో కౌన్సిలర్ షేక్ రసూల్ డస్ట్‌బిన్‌లను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ వారు అందించే డస్ట్‌బిన్‌లలో మాత్రమే భద్రపరిచి సేకరణకు వచ్చిన సిబ్బందికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌చార్జ్ నల్లమోతు ప్రకాష్ 22 వార్డు ఇన్‌చార్జ్ అనూష స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.


పేదల కోసమే అన్న క్యాంటీన్లు : టిడిపి

ప్రజాశక్తి - భవానీపురం : పేదలకు అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతోనే చంద్రబాబు ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం వాటిని నాశనం చేసిందని తెలుగుదేశం మైనార్టీ నాయకులు నాగుల్‌మీరా విమర్శించారు. మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని, అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. శనివారం 45వ డివిజన్ కబేళా సెంటర్ పెట్రోల్ బంకు వద్ద తెలుగుదేశం మొబైల్ అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం జరిగింది. మొగ్గిన కాంతారావు ,మొగ్గిన శిరీష ,కమ్ముల కాంతారావుచ కమ్ముల నాగేశ్వరరావు, ముళ్ళపూడి సత్యనారాయణ, కర్నాటి కిషోర్ ఆధ్వర్యంలో 'బీసీ మైనార్టీ నాయకులు, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా చేతుల మీద అన్నదానం ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, గుర్రం కొండ, నాగోతి రామారావు పాల్గొన్నారు.

జూదాల నియంత్రణపై సమావేశం

ప్రజాశక్తి- తిరువూరు : సంక్రాంతి జూదాల నియంత్రణకు తీసు కోవాల్సిన చర్యలపై పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల అధికారులతో ఆర్డీవో ప్రసన్నలక్ష్మి శనివారం స్థానిక తన కార్యా లయంలో సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పండుగ నాలుగురోజులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరి స్థితుల్లో ఏవిధమైన జూదాలు జరగ కుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. ఇప్పటి నుంచే అధికారులు అందరు సమన్వయంగా ఉండి గ్రామా ల్లో కోడి పందే లు వేయనీ యకుండా చూడాలన్నారు. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్, సిఐ భీమరాజు, తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపిడిఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధిక్కార స్వరాలు



ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికారపక్ష వైసిపికి, ప్రధాన ప్రతిపక్ష టిడిపికి తలనొప్పులు ఎక్కువయ్యాయి. ఆ రెండు పార్టీల్లోనూ రెబల్‌స్టార్‌లు తయారై ఆయా పార్టీల అధిష్టానాలకు చికాకు పుట్టిస్తున్నారు.

టిడిపికి సంబంధించి ప్రధానంగా విజయవాడ ఎంపి కేశినేని కుటుంబంలో ఆధిపత్య పోరు తెరపైకి రావడం ఆ పార్టీని ఇరకాటంలోకి నెడుతోంది. దీనిని అవకాశంగా తీసుకుని కొందరు తమకు అనుకూలంగా పార్టీలో పావులు కదుపుతున్నారు. ఎంపి కేశినేని నాని తరచూ టిడిపి అధినేతపై అవాకులు చెవాకులు పేలుతుండడంతో అధినేత చంద్రబాబుకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. ఈనేపథ్యంలోనే నాని సోదరుడు కేశినేని చిన్నిని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే చిన్ని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో సేవా, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ కార్యకర్తల్లోకి వెళ్లడం నానికి ఆగ్రహం తెప్పిస్తోంది. వీరి మధ్య ఆధిపత్య పోరును ఆసరాగా తీసుకున్న ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న కూడా చంద్రబాబుకు ఝలక్ ఇస్తున్నారు. వైఎస్.రాజశేఖరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యం పెంపునకు వ్యతిరేకంగా కృష్ణానదిలో జలదీక్ష చేపట్టడం, ఆ తర్వాత కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణానికి భారీ స్థాయిలో దీక్షలు చేపట్టడం వంటి ఆందోళనలతో టిడిపిలో కీలక నేతగా మారిన బుద్ధా వెంకన్నకు 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఎంఎల్‌సి పదవిని కట్టబెట్టారు. అయితే కేశినేని నానితో తనకు ఉన్న విభేదాల నేపథ్యంలో చిన్ని అండ చూసుకుని వచ్చే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండి ఎంఎల్‌ఎగా పోటీ చేస్తానని ప్రకటించడం చంద్రబాబును ఇరకాటంలో పెట్టింది. ఆయన తన బిసి కార్డును ప్రయోగించి పావులు కదపడం పార్టీ నేతల నోళ్ల మూయించేలా చేస్తోంది. భవిష్యత్తులో జనసేన, టిడిపి మధ్య పొత్తు కుదిరితే పశ్చిమం నుండి జనసేన అభ్యర్థిగా పోతిన వెంకట మహేష్ తప్పనిసరిగా రంగంలో దిగే అవకాశం ఉంటుంది. కొద్దోగొప్పో బలంగా ఉన్న పశ్చిమ సీటునే జనసేన కోరుతుందనేది బహిరంగ రహస్యమే. అంతేగాక పశ్చిమంలో 1983లో టిడిపి తరపున జయరాజు గెలుపొందడం తప్ప ఆ తర్వాత ఎప్పుడు ఆ పార్టీ గెలుపొందలేదు. ఈనేపథ్యంలో సామాజిక సమీకరణలు, పార్టీల మధ్య పొత్తులు, సర్దుబాట్లు ఇంకా తేలకుండానే పశ్చిమం నుండి తానే పోటీ చేస్తానని బుద్ధా వెంకన్న ప్రకటించడం టిడిపికి ఇబ్బందిగా మారింది. పశ్చిమం నుండి ఆ పార్టీ తరుపున టికెట్ ఆశిస్తున్న వారి నోళ్లలో కూడా పచ్చి వెలక్కాయపడినట్లయింది.



అలాగే మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి నేత వంగవీటి రాధా వ్యవహారం కూడా ఆ పార్టీకి పాలుపోవడంలేదు. ఆయన ఇటీవల వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా గుడివాడలో వైసిపి ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి కొడాలి నానిని కలవడం చర్చనీయాంశమవుతోంది. రాధా అసలు టిడిపిలో ఉన్నారా లేదా అన్న సందేహం ఆ పార్టీ శ్రేణుల్లో కలుగుతోంది.

ఇక అధికార వైసిసికీ 'మైలవరం పంచాయితీ' తల బొప్పి కట్టేలా చేస్తోంది. ఇటీవల జగ్గయ్యపేటలో జరిగిన కమ్మ వన సమారాధనలో మైలవరం ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్ తండ్రి, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. కమ్మ సామాజిక వర్గానికి వైసిపి ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత లేదని, ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సరికాదని చేసిన వ్యాఖ్యలు ఎంఎల్‌ఎ కృష్ణ ప్రసాద్‌ను ఇరకాటంలోకి నెట్టాయి. దీంతో ఎంఎల్‌ఎ కృష్ణ ప్రసాద్ పార్టీకి వివరణ ఇచ్చుకునేంత వరకూ వ్యవహారం వెళ్లింది. తన తండ్రి వ్యాఖ్యలను సమర్థించబోనని, తాను వైసిపిలోనే ఉంటానని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో మంత్రి జోగి రమేష్ గ్రూపునకు, ఎంఎల్‌ఎ వసంత గ్రూపునకు మధ్య వివాదాల కారణంగా నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మైలవరం నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎంఎల్‌ఎ వసంతకు దిశానిర్దేశం చేశారు. కానీ ఎంఎల్‌ఎ వసంత అక్కడి నుండి వచ్చిన కొద్ది రోజుల్లోనే "నేను టిడిపిలోకి వస్తున్నానని దేవినేని ఉమా భయపడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. ఇప్పటికే టిడిపిలో ముఖ్యనేతగా, మాజీ మంత్రి మంత్రిగా ఉన్న దేవినేని ఉమాను ఈ వ్యాఖ్యలు ఉలికిపడేలా చేశాయి. మరోవైపు వైసిపి శ్రేణులను అయోమయానికి గురిచేశాయి. అంతేగాక చంద్రబాబు, లోకేష్‌లను తిట్టేవిధంగా చేస్తున్నారని, అలా ఎప్పటికీ జరగదని అనడంతో గందరగోళం నెలకొంది. తాజాగా వసంత కృష్ణ ప్రసాద్ మరోసారి సిఎం జగన్‌కు ఝలక్ ఇచ్చేలా వ్యాఖ్యానాలు చేయడం చర్చనీయాంశమవుతోంది. గుంటూరులో జరిగిన చంద్రబాబు సభలో టిడిపి ఎన్‌ఆర్‌ఐ ఉయ్యూరు శ్రీనివాసరావు పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారి ముగ్గురు మహిళలు మరణించారు. దీంతో ప్రభుత్వం టిడిపి ఎన్‌ఆర్‌ఐ ఉయ్యూరు శ్రీనివాసరావును బాధ్యుడిని చేయడాన్ని కృష్ణ ప్రసాద్ తప్పుబట్టారు. ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాసరావు సేవా దృక్పథాన్ని కొనియాడడంతోపాటు జరిగిన ఘటనను ఉలవలు చిలవులుగా చిత్రీకరించడం బాధాకరమని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ విధంగా చేస్తే భవిష్యత్తులో ఎన్‌ఆర్‌ఐలు సేవా కార్యక్రమాలు చేసేందుకు రాష్ట్రానికి రాకుండా పోతారని వాపోవడం వైసిపి శ్రేణులకు మింగుడు పడడంలేదు. అంతేగాక "అధిష్టానం నన్ను పోటీ చేయమంటే చేస్తాను, లేకపోతే జోగి రమేష్‌కు టికెట్ ఇస్తే అతడి గెలుపునకు కృషి చేస్తాను" అని చెప్పడం వెనుక వ్యూహం అర్థంగాక ఆ పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అసలు ఆయన ఏపార్టీ నుండి పోటీ చేస్తారోనని గుసగుసలాడుకుంటున్నాయి.

- ఎం.బి.నాథన్